


www.manavaarthamirror.com

మన
# వార్త మిర్రర్
తెలుగు దినపత్రిక

ఆదివారం
30 ఆగస్టు 2026

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-

## ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేయాలి

### సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ



హైదరాబాద్, ఆగస్టు 29: తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి లివి. రేవంత్‌రెడ్డిలి అధికారులను ఆదేశించారు. తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ చైర్మన్ లిడాక్టర్ కె. కేశవరావు (కేకే)లి నేతృత్వంలోని ప్రతినిధి బృందం శనివారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో ముఖ్యమంత్రిని కలిసి ఉద్యమకారుల గుర్తింపు, సంక్షేమానికి సంబంధించిన అంశాలపై చర్చించింది. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ లిప్రొఫెసర్ ఎం. కోదండరామ్, కమిటీ ఎగ్జిక్యూటివ్ సభ్యుడు లిలిమోతె శోభన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ లిలిఎస్. రాములు నాయక్‌లి పాల్గొన్నారు. ఇటీవల హైదరాబాద్‌లోని అమరవీరుల స్మారక చిహ్నం (అమరదీపం) వేదికగా నిర్వహించిన విస్తృత స్థాయి సంప్రదింపుల వివరాలను కమిటీ ముఖ్యమంత్రికి వివరించింది. ఈ సంప్రదింపుల్లో లి13 వేల మందికి పైగా తెలంగాణ ఉద్యమకారులతో పాటు వివిధ జేఏసీలు, ప్రజాసంఘాలు, కవులు, కళాకారులు, మహిళా ఉద్యమకారులులి పాల్గొన్నట్లు కమిటీ తెలిపింది. ఉద్యమకారుల నుంచి సేకరించిన అభిప్రాయాలు, విజ్ఞప్తులతో పాటు ఉద్యమకారుల వర్గీకరణకు సంబంధించిన ముసాయిదా నివేదికను ముఖ్యమంత్రికి సమర్పించింది. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమకారులు చేసిన త్యాగాలను గుర్తించి, వారి సేవలకు తగిన గౌరవం కల్పించాల్సిన అవసరం ఉందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నట్లు కమిటీ వెల్లడించింది. ఉద్యమకారుల గుర్తింపు, సంక్షేమానికి సంబంధించిన కసరత్తును ఎలాంటి జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని సీఎం అధికారులను ఆదేశించినట్లు తెలిపింది. గుర్తింపు ప్రక్రియ కోసం లిఅధికారిక వెబ్‌సైట్, ప్రత్యేక పోర్టల్ ఏర్పాటు, డిజిటల్ దరఖాస్తుల స్వీకరణ, జిల్లాల వారీగా సమన్వయం, అవసరమైన పరిపాలనా వనరుల కల్పనలి వంటి అంశాల్లో కమిటీకి పూర్తి సహకారం అందించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ప్రధాన డిమాండ్లైన లి250 గజాల నివాస స్థలాలు, ఆసరా పెన్షన్, ఆరోగ్య కార్డులు, ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం, ఉద్యోగులకు గౌరవ గుర్తింపులి తదితర అంశాలను కమిటీ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లింది. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు లిజీవో నెం. 679లి ద్వారా తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీని ఏర్పాటు చేయడంతో పాటు, ఉద్యమకారుల సంక్షేమానికి సంబంధించిన డిమాండ్లపై సానుకూలంగా స్పందించినందుకు కమిటీ చైర్మన్ డాక్టర్ కె. కేశవరావు, ప్రొఫెసర్ ఎం. కోదండరామ్, మోతె శోభన్‌రెడ్డి, ఎస్. రాములు నాయక్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో సీఎం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి లివి. శేషాద్రి, ఐఏఎస్, సీఎం కార్యదర్శి లిలిచంద్రశేఖర్‌రెడ్డి, ఐఏఎస్, వి.పి. గౌతమ్, ఐఏఎస్, లిలిఎస్. శ్రీధర్, ఐఏఎస్‌లి, ముఖ్యమంత్రి ఓఎస్డీలు,

## ఏకగ్రీవాలపై అధికారంలో ఒక మాట... ఇప్పుడొక మాట: చంద్రబాబు

**ఏకగ్రీవాలపై గత ప్రభుత్వం ద్వంద్వ వైఖరి అవలంబిస్తోందని సీఎం చంద్రబాబు విమర్శ**

**గిరిజన ప్రాంతాల్లో 'సంజీవని' ప్రాజెక్టు ద్వారా ఇంటింటికీ వైద్య సేవలు అందించే కార్యక్రమానికి శ్రీకారం**

**రూ.250 కోట్లతో ట్రైబల్ హెల్త్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటన**

**గత పాలనలో జే బ్రాండ్లు, బలవంతపు మత మార్పిడులతో రాష్ట్రాన్ని నాశనం చేశారని ఆరోపణ**



స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏకగ్రీవాల విషయంలో గత పాలకులు ఇప్పుడు ద్వంద్వ వైఖరి ప్రదర్శిస్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రంగా విమర్శించారు. అధికారంలో ఉన్నప్పుడు ఏకగ్రీవాలను ప్రోత్సహించి, ఇప్పుడు వాటిని వ్యతిరేకించడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. అరకు నియోజకవర్గంలోని గన్నెలలో శనివారం జరిగిన 'సంజీవని' ప్రాజెక్టు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. "అధికారంలో ఉన్నప్పుడు ఒక మాట, అధికారం కోల్పోయాక మరో మాట మాట్లాడటం వారి నైజానికి నిదర్శనం" అని చంద్రబాబు అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎక్కడైనా ఏకగ్రీవం అయితే, సదరు నియోజకవర్గ ఇన్చార్జిదే బాధ్యత... వచ్చే ఎన్నికల్లో వారికి టికెట్ ఉండదు అని జగన్ వైసీపీ నేతలను హెచ్చరించిన నేపథ్యంలో చంద్రబాబు వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అన్ని విధాలుగా భ్రష్టుపట్టించారని చంద్రబాబు ఆరోపించారు. 'జే బ్రాండ్లు' పేరుతో కల్తీ మద్యం అమ్మి వేల మంది ప్రాణాలతో

### డిజిటల్ చెల్లింపుల్లో దుమ్మురేపిన రంగారెడ్డి.. దేశంలోనే నాలుగో స్థానం!

- యూపీఐ లావాదేవీల్లో దేశంలోనే నాలుగో స్థానంలో రంగారెడ్డి జిల్లా
- గత జూలైలో రూ.35,118 కోట్ల విలువైన లావాదేవీలు నమోదు
- తొలి మూడు స్థానాల్లో బెంగుళూరు, ముంబై సబ్‌ర్బన్, పుణె జిల్లాలు
- ఫోన్‌పే వినియోగంలోనూ దేశవ్యాప్తంగా మూడో స్థానంలో రంగారెడ్డి




### తుమ్మిడిహట్టి బ్యారేజీ మహారాష్ట్ర అంగీకారమే లక్ష్యమన్న మంత్రి ఉత్తమ్

- ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు పునరుద్ధరణపై తెలంగాణ ప్రభుత్వం దృష్టి
- తుమ్మిడిహట్టి వద్ద బ్యారేజీ నిర్మాణానికి మహారాష్ట్ర అనుమతే లక్ష్యం
- భారీ లిఫ్టులు లేకుండా గ్రావిటీ ద్వారా 80 టీఎంసీల తరలింపునకు ప్లాన్
- సెప్టెంబర్ 1న కేంద్ర జలశక్తి శాఖ ఆధ్వర్యంలో ఇరు రాష్ట్రాల చర్చలు




### కేబినెట్‌లో మార్పులు అవసరం గుత్తా సుఖేందర్ రెడ్డి కీలక వ్యాఖ్యలు



- రాష్ట్ర కేబినెట్‌ను పునర్వ్యవస్థీకరించాలన్న మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి
- కాంగ్రెస్ పార్టీలో వర్గపోరును అరికట్టి, క్రమ-శిక్షణ పెంచాలని సూచన
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అడ్డంకులు సృష్టించవద్దని హితవు
- పింఛన్లను రూ.3,000కు



### హర్మూజ్ సంక్షోభం గల్ఫ్‌లో చిక్కుకున్న 400 నౌకలు, 6000 మంది సిబ్బంది

**ఆరు నెలలుగా కొనసాగుతున్న మధ్యప్రాచ్య సంక్షోభం**

**అంతర్జాతీయ షిప్పింగ్‌పై 70 దాడులు, 19 మంది నావికుల మృతి**

**ఇంధనం, ఎరువుల సరఫరా గొలుసులపై తీవ్ర ప్రభావం**

**పరిష్కారానికి కృషి చేయాలని సభ్య దేశాలకు ఐఎంఓ పిలుపు**

మధ్యప్రాచ్యంలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో పర్షియన్ గల్ఫ్ ప్రాంతంలో తీవ్ర అనిశ్చితి కొనసాగుతోంది. హర్మూజ్ జలసంధిలో ఏర్పడిన సంక్షోభం కారణంగా గత ఆరు నెలలుగా సుమారు 400 నౌకలు, వాటిలోని దాదాపు 6,000 మంది సిబ్బంది చిక్కుకుపోయారని అంతర్జాతీయ సముద్రయాన సంస్థ (ఐఎంఓ) శుక్రవారం వెల్లడించింది. ఈ సంక్షోభం ఇంకా సమసిపోలేదని ఐఎంఓ సెక్రటరీ జనరల్ ఆర్సెనియో డొమింగ్యూజ్ తెలిపారు. కొన్ని నౌకలు, సిబ్బంది ఆ ప్రాంతం నుంచి బయటపడగలిగినప్పటికీ, వేలాది మంది నావికులు ఇప్పటికీ తీవ్ర ముప్పును, అనిశ్చితిని ఎదుర్కొంటున్నారని ఆయన వివరించారు. ఈ అంతరాయం కారణంగా ఇంధనం, ఎరువులు వంటి నిత్యావసర వస్తువుల ప్రపంచ సరఫరా వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడుతోందని

(మిగతా 2వ పేజీలో)

## 'సర్' నోటీసుల జారీపై కలెక్టర్లకు

- ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణపై కలెక్టర్లతో తెలంగాణ సీఈవో సమీక్ష
- బూత్ స్థాయి అధికారులు ఓటర్లకు వ్యక్తిగతంగా నోటీసులు అందించాలని ఆదేశం
- విచారణకు రెండు రోజుల ముందే ఓటర్లకు సమాచారం ఇవ్వాలని స్పష్టం
- నోటీసులకు వారం రోజుల్లోగా వివరణ ఇచ్చే నిబంధనను కఠినంగా అమలు చేయాలి
- అభ్యంతరాలు, ఫిర్యాదుల వివరాలను ప్రతి వారం రాజకీయ పార్టీలకు అందించాలని సూచన




రాష్ట్రంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా నోటీసుల జారీని అత్యంత నిక్కచ్చిగా, ఎటువంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈవో) సి. సుదర్శన్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఓటర్ల జాబితా సవరణపై జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన పలు కీలక సూచనలు చేశారు. బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) ఓటర్లకు వ్యక్తిగతంగా నోటీసులు

### హర్మూజ్ జలసంధి మా పూర్తి నియంత్రణలోనే: అమెరికా





## బంగాళాఖాతంలో మరో అల్పపీడనం

::: తెలుగు రాష్ట్రాలకు వర్ష సూచన



### ఎంఐఎం నుంచి ఎమ్మెల్సీ మీర్జా రహ్మత్ బేగ్ బహిష్కరణ

**తనను, పార్టీని అప్రతిష్టపాలు చేసే కుట్ర అని రహ్మత్ బేగ్ వ్యాఖ్య**

**వీడియోలపై సైబర్ క్రైమ్ పోలీసులకు ముందే ఫిర్యాదు చేశానని వెల్లడి**

హైదరాబాద్: తెలంగాణ ఎమ్మెల్సీ మీర్జా రహ్మత్ బేగ్‌ను ఎంఐఎం పార్టీ నుంచి బహిష్కరించడం తెలిసిందే. సోషల్ మీడియాలో ఆయనకు సంబంధించిన కొన్ని అభ్యంతరకర వీడియోలు వైరల్ కావడంతో పార్టీ ఈ కఠిన నిర్ణయం తీసుకుంది. అయితే, ఆ వీడియోలు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సాంకేతికతతో సృష్టించిన డీప్‌ఫేక్ వీడియోలని, తనను అప్రతిష్ఠపాలు చేసేందుకే ఈ కుట్రకు పాల్పడ్డారని రహ్మత్ బేగ్ ఆరోపించారు. పార్టీ బహిష్కరణకు ముందే తన కుటుంబంతో కలిసి మక్కా వెళ్లిన రహ్మత్ బేగ్, అక్కడి నుంచే ఒక వీడియో సందేశాన్ని విడుదల చేశారు. హైదరాబాద్‌లోని తన స్నేహితులు

(మిగతా 2వ పేజీలో)

# ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశాకే 'నీట్'పై చర్చ: రాహుల్ గాంధీ

**ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసేవరకు నీట్‌పై చర్చ ఉండదన్న రాహుల్**

**నీట్ వివాదంపై చర్చకు సిద్ధంగా ఉన్నామన్న కేంద్రమంత్రి కిరణ్ రిజిజు**

**సభలో తన మైక్‌ను లాగేసుకున్నారని రాహుల్ గాంధీ ఆరోపణ**

**విద్యార్థులకు ప్రధాని మోదీ క్షమాపణ చెప్పాలని విపక్షాల డిమాండ్**

**మంత్రి రాజీనామా డిమాండ్‌తో పార్లమెంటులో కొనసాగుతున్న ప్రతిష్టంభన**



నీట్ పేపర్ లీక్ వ్యవహారంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసే వరకు లోక్‌సభలో ఎలాంటి చర్చకూ ఒప్పుకునేది లేదని విపక్ష నేత (ఎల్ఓపీ) రాహుల్ గాంధీ శుక్రవారం స్పష్టం చేశారు. మంత్రిని పదవి నుంచి తొలగించాకే తదుపరి సంభాషణ ఉంటుందని ఆయన తేల్చిచెప్పారు. విపక్షాల ఆందోళనల నడుమ లోక్‌సభ వాయిదా పడిన కాసేపటికే ఈ పరిణామం చోటుచేసుకుంది. అంతకుముందు, పేపర్ లీకేజీల అంశంపై చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు సభలో ప్రకటించారు. పేపర్ లీక్‌లను అరికట్టేందుకు కఠిన చట్టాలు తెస్తామని ప్రధాని నరేంద్ర మోదీ ఇప్పటికే హామీ ఇచ్చారని గుర్తుచేస్తూ, రాహుల్ గాంధీ చర్చకు సహకరించాలని రిజిజు కోరారు. అనంతరం పార్లమెంట్ వెలుపల మీడియాతో మాట్లాడిన రాహుల్ గాంధీ, సభలో తనకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదని, తన మైక్‌ను లాగేసుకున్నారని ఆరోపించారు. విద్యార్థుల తరఫున విపక్షాలు మూడు ప్రధాన డిమాండ్లు చేస్తున్నాయని ఆయన పునరుద్ఘాటించారు. అవి:

1. "అవినీతిపరుడైన" విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలి. 2. నిరసన చేస్తున్న విద్యార్థులపై దాడి చేసి, కొట్టిన వారిపై చర్యలు తీసుకోవాలి. 3. విద్యార్థులకు ప్రధాని నరేంద్ర మోదీ క్షమాపణ చెప్పాలి.

"ధర్మేంద్ర ప్రధాన్‌ను పదవి నుంచి తొలగించే వరకు మేం ఎలాంటి చర్చలు జరపబోం," అని రాహుల్ దృఢంగా చెప్పారు. వర్షాకాల సమావేశాలు ప్రారంభమైన నాటి నుంచి నీట్-యూజీ పరీక్ష పత్రాల లీకేజీ అంశం పార్లమెంటును కుదిపేస్తోంది. ప్రభుత్వం ఇప్పటికే పేపర్ లీక్‌లకు వ్యతిరేకంగా కొత్త చట్టం తెచ్చామని చెబుతున్నప్పటికీ, మంత్రి రాజీనామా చేయాల్సిందేనని విపక్షాలు పట్టుబడుతున్నాయి. ఈ వివాదంపై ప్రతిష్టంభన కొనసాగుతోంది.

# అమెరికా రోడ్డు ప్రమాదంలో తెలంగాణ యువకుడి మృతి.. విషాదంలో కుటుంబం

**రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ నిత్యానంద రెడ్డి**

**చికిత్స పొందుతూ బ్రెయిన్ డెడ్‌తో మృతి చెందినట్లు నిర్ధారణ**

**ఎంఎస్ పూర్తి చేసి డెట్రాయిట్‌లో ఉద్యోగం చేస్తున్న యువకుడు**




అమెరికాలో ఉన్నత చదువులు చదివి ఉద్యోగంలో స్థిరపడిన తెలంగాణ యువకుడు రోడ్డు ప్రమాదంలో దుర్మరణం పాలయ్యాడు. నిర్మల్ జిల్లాకు చెందిన నిత్యానంద రెడ్డి (26) చికిత్స పొందుతూ కన్నుమూశాడు. బ్రెయిన్ డెడ్ కారణంగా అతను మరణించినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ వార్త తెలియడంతో అతని స్వగ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. వివరాల్లోకి వెళితే.. నిర్మల్ జిల్లా లక్ష్మణచాంద మండలం నర్సాపూర్ (డబ్ల్యూ) గ్రామానికి చెందిన నిత్యానంద రెడ్డి, అమెరికాలో ఎంఎస్ పూర్తి చేశాడు. అనంతరం మిషిగన్ రాష్ట్రంలోని డెట్రాయిట్‌లో నివాసం ఉంటూ ఉద్యోగం చేస్తున్నాడు. గత శనివారం తన బైక్‌పై బయటకు వెళ్లగా, వేగంగా వచ్చిన ఓ కారు బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నిత్యానంద రెడ్డి తలకు తీవ్ర గాయాలయ్యాయి. స్నేహితులు వెంటనే అతడిని ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతున్న సమయంలోనే అతని పరిస్థితి విషమించింది. నిన్న బ్రెయిన్ డెడ్ కావడంతో మరణించినట్లు వైద్యులు ప్రకటించారు. ఈ సమాచారాన్ని కుటుంబ సభ్యులకు అందించారు. ఒక్కగానొక్క కొడుకు మరణవార్త విని తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు.

## జోగి రమేశ్ కుటుంబంపై మరో వివాదం...
## పోలీసులకు ఫిర్యాదు చేసిన కోడలు మేఘన



మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నేత జోగి రమేశ్ కుటుంబం తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటోంది. తనను వరకట్నం కోసం వేధిస్తున్నారని, శారీరకంగా, మానసికంగా హింసిస్తున్నారని ఆరోపిస్తూ ఆయన కోడలు మేఘన పోలీసులను ఆశ్రయించారు. ఆమె ఫిర్యాదు మేరకు జోగి రమేశ్, ఆయన కుమారుడు రాజీవ్ సహా కుటుంబ సభ్యులు 11 మందిపై పోలీసులు గృహ హింస కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళితే, జోగి రమేశ్ కుమారుడు రాజీవ్‌తో మేఘనకు గత ఏడాది మే నెలలో వివాహం జరిగింది. పెళ్లైన కొన్నాళ్ల నుంచే అదనపు కట్నం కోసం భర్త రాజీవ్, అత్తమామలు, ఇతర కుటుంబ సభ్యులు తనను వేధించడం ప్రారంభించారని మేఘన తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయంపై పెద్దల సమక్షంలో పలుమార్లు పంచాయితీలు జరిగినా ఫలితం లేకపోయిందని, వేధింపులు మరింత ఎక్కువయ్యాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే తనకు ప్రాణహాని ఉందని భావించిన మేఘన, ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆమె ఫిర్యాదు ఆధారంగా పోలీసులు గృహ హింస, వరకట్న వేధింపులు, మోసం, హత్యాయత్నం వంటి తీవ్రమైన సెక్షన్ల కింద జోగి రమేశ్, ఆయన కుమారుడు రాజీవ్ సహా మొత్తం 11 మందిపై కేసు నమోదు చేశారు. ఈ కేసుపై పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఫిర్యాదులో పేర్కొన్న అంశాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామని, సాక్ష్యాధారాలు సేకరించి త్వరలోనే నిందితులను విచారిస్తామని ఇబ్రహీంపట్నం పోలీసులు తెలిపారు.

## మోదీ సెల్ఫీ వీడియో ఎఫెక్ట్..
## రాత్రికి రాత్రే 10 లక్షల ఫాలోవర్లు!

విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పడుతున్న తీవ్రమైన ఆవేదనను తాను అర్థం చేసుకోగలనని పేర్కొన్నారు. గత రెండున్నర నెలలుగా కేంద్ర ప్రభుత్వం ఈ విషయంపై కఠిన చర్యలు తీసుకుంటోందని, ఇప్పటికే బాధ్యులైన వారిని అరెస్ట్ చేసి జైలుకు పంపినట్లు తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును కాపాడటమే తమ ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని మోదీ స్పష్టం చేశారు. ఇటీవల దాదాపు 22 లక్షల మంది విద్యార్థుల కోసం ఎలాంటి జాప్యం లేకుండా పరీక్షలు నిర్వహించామని, కేవలం ఐదు రోజుల క్రితం జులై 19న ఫలితాలు కూడా ప్రకటించామని గుర్తుచేశారు. దేశవ్యాప్తంగా విజయం సాధించిన విద్యార్థుల నుంచి ఆనందకరమైన వార్తలు వస్తున్నాయని అన్నారు. ఇంతటితోనే తమ ప్రభుత్వం సంతృప్తి పడదని, పరీక్షల అక్రమాలకు పాల్పడేవారికి కఠిన శిక్షలు విధించేలా ఫాస్ట్-ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయడానికి ఒక బలమైన ప్రతిపాదనను తాను వ్యక్తిగతంగా సిద్ధం చేశానని ఆయన వెల్లడించారు. ఈ పరిణామం ప్రపంచ వేదికపై ప్రధాని మోదీకి డిజిటల్ మాధ్యమాల్లో ఉన్న భారీ ఆదరణను మరోసారి రుజువు చేసింది. ప్రపంచవ్యాప్తంగా అత్యధిక మంది ఫాలోవర్లు ఉన్న రాజకీయ నాయకుడిగా, ప్రపంచ నేతగా ఆయన కొనసాగుతున్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వంటి ఇతర ప్రముఖ అంతర్జాతీయ నేతలతో పోలిస్తే మోదీ ఫాలోవర్ల సంఖ్య రెట్టింపు కంటే ఎక్కువగా ఉండటం గమనార్హం. ఈ వీడియో ద్వారా అసమ్మతి తెలిపేవారితో చర్చకు సిద్ధమనే సంకేతం ఇస్తూనే, అవినీతిపై తన ప్రభుత్వ జీరో టాలరెన్స్ విధానాన్ని చాటుకున్నారని విశ్లేషకులు భావిస్తున్నారు.

## పార్టీ మార్పు
## వార్తలపై మల్లారెడ్డి క్లారిటీ

**మల్లారెడ్డి బీఆర్ఎస్ పార్టీని వీడుతున్నారంటూ జోరుగా ప్రచారం**

**ఆ ప్రచారంలో నిజం లేదన్న మల్లారెడ్డి**

**కేటీఆర్ ను సీఎంగా చూడటమే తన లక్ష్యమని వెల్లడి**



రాజకీయ వర్గాల్లో గత కొద్ది రోజులుగా తన పార్టీ మార్పుపై వస్తున్న ప్రచారానికి బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి మల్లారెడ్డి చెక్ పెట్టారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పుట్టినరోజు వేడుకల్లో అత్యంత ఉత్సాహంగా పాల్గొన్న ఆయన, తాను బీఆర్ఎస్‌ను వీడి వేరే పార్టీలోకి వెళుతున్నానంటూ వస్తున్న వార్తలన్నీ కేవలం నిరాధారమైన ప్రచారమేనని స్పష్టం చేశారు. తాను పార్టీ మారుతున్నాననే రూమర్లను నిజమని నమ్మి ఒక అభిమాని తన సొంత రక్తంతో లేఖ రాయడం తనను ఎంతగానో కలచివేసిందని మల్లారెడ్డి తెలిపారు. త్వరలోనే ఆ అభిమానిని నేరుగా కలిసి మాట్లాడతానని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం కేటీఆర్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ... కేటీఆర్ 125 ఏళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు. రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రానికి కేటీఆరే ముఖ్యమంత్రి కాబోతున్నారని, ఆయన్ను సీఎం పీఠంపై చూడటమే తన ప్రధాన లక్ష్యమని మల్లారెడ్డి వ్యాఖ్యానించారు.

## నీట్ కుట్రల వెనుక విదేశీ శక్తులు: బండి సంజయ్

**విద్యార్థుల భవిష్యత్తు కోసం కేంద్రం అహర్నిశలు కృషి చేస్తోందన్న బండి సంజయ్**

**నీట్ ఘటనపై మోదీ తీవ్రంగా కలత చెందారని వ్యాఖ్య.. ధర్మేంద్ర ప్రధాన్ క్షమాపణ చెప్పారు: సంజయ్**



ఢిల్లీలో చోటుచేసుకున్న ఉద్రిక్తతలపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణ బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆయన... విద్యార్థుల భవిష్యత్తు కోసం కేంద్ర ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోందని స్పష్టం చేశారు. నీట్ ఆందోళనల ముసుగులో దేశంలో అరాచకాలు సృష్టించేందుకు కొన్ని కుట్ర శక్తులు ప్రయత్నిస్తున్నాయని ఎండగట్టారు. నీట్ వ్యవహారం లక్షలాది మంది విద్యార్థుల కలలు, తల్లిదండ్రుల ఆశలతో ముడిపడి ఉన్న అంశమని, ఈ ఘటనపై ప్రధాని మోదీ తీవ్రంగా కలత చెందారని బండి సంజయ్ తెలిపారు. ఈ దారుణానికి పాల్పడిన వారిని చట్టం ముందు నిలబెట్టేందుకు ఫాస్ట్ ట్రాక్ కోర్టును ఏర్పాటు చేశామని, ఇప్పటికే సీబీఐ విచారణ వేగవంతం చేసి 11 మంది ఫ్యాకల్టీ సహా మొత్తం 17 మందిని అరెస్ట్ చేసిందని చెప్పారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కూడా దీనిపై క్షమాపణలు చెప్పారని గుర్తుచేశారు. విద్యార్థుల విద్యా సంవత్సరం ఏమాత్రం వృథా కాకూడదనే ఉద్దేశంతో కేవలం 40 రోజుల్లోనే మళ్లీ పరీక్షలు పూర్తి చేసి, ఫలితాలను కూడా వెల్లడించామని వివరించారు. ఢిల్లీలో జరిగిన ఆందోళనల్లో విద్యార్థుల ముసుగులో కమ్యూనిస్టు శక్తులు తీవ్ర అరాచకం సృష్టించాయని ఆయన ఆరోపించారు. ఏకంగా దేశ పార్లమెంట్‌పై దాడి చేసేందుకు కుట్రలు చేస్తూ, దేశ వ్యతిరేక నినాదాలతో విరుచుకుపడ్డారని మండిపడ్డారు. నిరసనల పేరుతో పోలీసులపై, మహిళా జర్నలిస్టులపై అత్యంత అసభ్యకరంగా ప్రవర్తిస్తూ దాడులు చేశారని విమర్శించారు. ఈ హింసలో 118 మంది పోలీసుల తలలు పగిలి తీవ్ర గాయాలైనా, అత్యంత సంయమనం పాటిస్తూ ఫైరింగ్ చేయలేదని, శాంతిభద్రతల రక్షణ కోసమే తప్పనిసరి పరిస్థితుల్లో లాఠీఛార్జ్ చేయాల్సి వచ్చిందని స్పష్టం చేశారు. ఢిల్లీలో చెలరేగిన ఈ ఉద్రిక్తతల వెనుక విదేశీ కుట్ర కోణం ఉందని బండి సంజయ్ సంచలన ఆరోపణ చేశారు. పాకిస్థాన్ కేంద్రంగా సోషల్ మీడియాలో నిమిషాల వ్యవధిలో విష ప్రచారం చేస్తూ, దేశంలో అశాంతిని రేపేందుకు కుట్రలు పన్నుతున్నారని వెల్లడించారు. దేశ భద్రతను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి, భారత్‌లో అసత్య ప్రచారాలు వ్యాప్తి చేస్తున్న పాకిస్థాన్‌కు చెందిన 480 సోషల్ మీడియా అకౌంట్లను తక్షణమే బ్లాక్ చేసిందని బండి సంజయ్ తెలిపారు.

## ప్రధాన్ రాజీనామాపై సీజేపీ పట్టుదల

జరిగిన సమావేశంలో మూడు ప్రధాన డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సీజేపీ నేతలు కేంద్ర మంత్రులకు అందజేశారు. సమావేశం అనంతరం సీజేపీ ప్రతినిధులు మాట్లాడుతూ తమ మూడు డిమాండ్లలో రెండింటికి కేంద్రం సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. అయితే ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై స్పష్టమైన నిర్ణయం వెలువడాల్సి ఉందన్నారు. విద్యార్థులకు న్యాయం జరిగే వరకు తమ ఉద్యమాన్ని విరమించబోమని స్పష్టం చేశారు. మరోవైపు కేంద్ర మంత్రి జేపీ నడ్డా మాట్లాడుతూ సీజేపీ ప్రతిపాదించిన అంశాలపై ప్రభుత్వంతో అంతర్గతంగా చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. శనివారం మధ్యాహ్నం మరోసారి సమావేశమై ప్రభుత్వ నిర్ణయాన్ని తెలియజేస్తామని చెప్పారు. పరీక్షల నిర్వహణలో సంస్కరణలకు సంబంధించిన సీజేపీ సూచనలను కూడా పరిశీలిస్తున్నట్లు వెల్లడించారు. సీజేపీ ప్రధాన డిమాండ్లలో ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాతో పాటు, పేపర్ లీక్ ప్రభావంతో ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల కుటుంబాలకు ?1 కోటి చొప్పున పరిహారం చెల్లించడం, నిరసనల్లో పాల్గొన్న విద్యార్థులపై నమోదైన కేసులను బేషరతుగా ఉపసంహరించుకోవడం ఉన్నాయి. ఈ డిమాండ్లపై కేంద్రం తీసుకునే నిర్ణయంపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.

## విద్యార్థుల ఆగ్రహాన్ని అణచలేరు: కేటీఆర్

పేరుకుపోయిన అసంతృప్తే యువత ఉద్యమానికి కారణమని కేటీఆర్ అన్నారు. విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుతున్న కేంద్ర ప్రభుత్వం లీకేజీలపై సమాధానం చెప్పాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నిరసనల్లో పాల్గొన్న విద్యార్థులపై నమోదైన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని, వారిపై జరిగిన పోలీసు చర్యలకు కేంద్ర ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని కోరారు. రాజకీయాలకు అతీతంగా విద్యార్థుల ఉద్యమానికి బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతు ఉంటుందని, అవసరమైన సమయంలో పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ కూడా వారికి అండగా నిలుస్తారని తెలిపారు. విద్యార్థుల ఉద్యమాన్ని రాజకీయ ఎజెండాలతో బలహీనపరచే ప్రయత్నాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కేటీఆర్ సూచించారు. ఉద్యమాన్ని స్వతంత్రంగా కొనసాగించాలని, తమ పోరాటానికి బీఆర్ఎస్ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. పేపర్ లీక్ అంశంలో తనపై వస్తున్న ఆరోపణలను ఖండించిన కేటీఆర్.. తాను తప్పు చేసి ఉంటే నిరూపించాలని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో పలువురు మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ నాయకులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు, యువత పాల్గొన్నారు.

## విద్యార్థుల
## భవిష్యత్తును కాపాడతాం: సుప్రీం

స్పష్టం చేసింది. తాత్కాలిక చర్యలతో సమస్యకు శాశ్వత పరిష్కారం లభించదని పేర్కొంటూ పరీక్షల నిర్వహణ వ్యవస్థను సమగ్రంగా బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడింది. జస్టిస్ పి.ఎస్. నరసింహ, జస్టిస్ ఆలోక్ ఆరాధే ధర్మాసనం నీట్ పరీక్షల నిర్వహణలో పారదర్శకత కోసం రాధాకృష్ణన్ కమిటీ సిఫార్సుల అమలుపై తీసుకున్న చర్యలను వివరిస్తూ సమగ్ర అఫిడవిట్ దాఖలు చేయాలని కేంద్ర ప్రభుత్వం, ఎన్‌టీఏను ఆదేశించింది. కేంద్రం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా స్పందిస్తూ రాధాకృష్ణన్ కమిటీ సిఫార్సులకు మించి మరిన్ని సంస్కరణలపై ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రమాదంలో పడనివ్వబోమని కోర్టుకు హామీ ఇచ్చారు. సమగ్ర నివేదిక సమర్పించేందుకు కొంత సమయం కావాలని కోరారు. దీనికి అంగీకరించిన ధర్మాసనం తదుపరి విచారణను ఆగస్టు 3కు వాయిదా వేసింది. నీట్ పరీక్షల నిర్వహణలో సంస్కరణలు కోరుతూ ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా మెడికల్ అసోసియేషన్ (ఫైమా)తో పాటు పలువురు దాఖలు చేసిన పిటిషన్లపై విచారణ కొనసాగుతోంది.

## ఢిల్లీలో జరిగిన నీట్ ఆందోళనల్లో
## కేసీఆర్ ఎందుకు లేరు?: మహేశ్ కుమార్ గౌడ్

ఢిల్లీలో జరిగిన విద్యార్థుల ఆందోళన కార్యక్రమాల్లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎందుకు పాల్గొనలేదని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. బీజేపీతో ఉన్న లోపాయకారీ ఒప్పందం కారణంగానే బీఆర్ఎస్ నేతలు ఢిల్లీకి వెళ్లి నిరసన తెలపలేకపోయారని ఆయన విమర్శించారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో సున్నా సీట్లు తెచ్చుకుని, వారి ఎంపీ స్థానాలను బీజేపీకి దానం చేశారని ఆరోపించారు. దేశంలో పలు ప్రాంతీయ పార్టీల వలే బీఆర్ఎస్ కూడా బీజేపీ గుప్పిట్లోనే ఉందనేది పచ్చి నిజమని, అందుకే గడిచిన పదేళ్లలో బీజేపీ ప్రతిపాదించిన బిల్లులన్నింటికీ బీఆర్ఎస్ మద్దతుగా నిలిచిందని వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ఢిల్లీకి వెళ్లకపోయినా, నీట్ ఉద్యమానికి పూర్తిస్థాయిలో మద్దతుగా నిలిచారని అన్నారు. నెల రోజులుగా నీట్ సమస్యపై స్పందించని బీఆర్ఎస్ నేతలు, ఇప్పుడు ధర్నా చౌక్ వద్ద కూర్చుని నాటకాలు ఆడుతున్నారని మహేశ్ కుమార్ గౌడ్ మండిపడ్డారు. బీఆర్ఎస్ ఎన్ని వేషాలు వేసినా ప్రజలు ఇక నమ్మే పరిస్థితి లేదని, విశ్వవిద్యాలయాల ప్రాంగణాల్లోకి వెళ్లే ధైర్యం వారికి ఉందా అని నిలదీశారు. గత పాలనలో ఎంతోమంది విద్యార్థుల బలవన్మరణాలకు, నిరుద్యోగుల ఆత్మహత్యలకు బాధ్యులెవరని ప్రశ్నించారు. కేవలం తమ రాజకీయ ప్రయోజనాల కోసమే నిరుద్యోగులను వాడుకున్నారని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో సాగిన పోలీసు రాజ్యం, విచ్చలవిడిగా జరిగిన ఇసుక మాఫియా దోపిడీని తెలంగాణ ప్రజలు ఇంకా మరిచిపోలేదని ఆయన ధ్వజమెత్తారు. నీళ్ల ప్రాజెక్టుల గురించి హరీశ్ రావు మాట్లాడుతున్నారని, కానీ వారి పాలనలో నీళ్ల పేరుతో జరిగిన భారీ దోపిడీ, అక్రమాలను ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని స్పష్టం చేశారు.

# వైరల్ వీడియో కేసులో తీర్పు

**బాలుడికి వినూత్న శిక్ష విధించిన జువైనల్ బోర్డు**

**నిందితుడైన మైనర్‌కు నెల రోజుల సామాజిక సేవ శిక్ష విధింపు**

**రోజూ ఉదయం 10 నుంచి 2 వరకు జువైనల్ బోర్డులో రిపోర్ట్ చేయాలని ఆదేశం**

గతేడాది తెలంగాణవ్యాప్తంగా సంచలనం సృష్టించిన చాదర్‌ఘాట్ ఆటో వేధింపుల కేసులో నాంపల్లి జువైనల్ జస్టిస్ బోర్డు కీలక తీర్పు వెలువరించింది. ఈ కేసులో నిందితుడిగా ఉన్న మైనర్‌కు నెల రోజుల పాటు సామాజిక సేవ (కమ్యూనిటీ సర్వీస్) చేయాలని ఆదేశించింది. నిందితుడిలో బాధ్యతాయుతమైన ప్రవర్తనను పెంపొందించడం, అతడిని సంస్కరించడమే లక్ష్యంగా ఈ తీర్పునిచ్చినట్లు బోర్డు పేర్కొంది. బోర్డు ఆదేశాల ప్రకారం.. సదరు బాలుడు నెల రోజుల పాటు ప్రతిరోజూ ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు జువైనల్ జస్టిస్ బోర్డు కార్యాలయంలో హాజరై రిపోర్ట్ చేయాల్సి ఉంటుంది. 2023 నవంబర్ 7వ తేదీ రాత్రి, హైదరాబాద్‌లోని చాదర్‌ఘాట్ వంతెనపై కదులుతున్న ఆటోలో ఒక మహిళను వేధించిన ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఈ వీడియోపై పెద్ద ఎత్తున దుమారం రేగడంతో చాదర్‌ఘాట్ పోలీసులు సుమోటోగా కేసు నమోదు చేశారు. పెట్రోలింగ్ బృందం సమాచారంతో దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నిందితుడు మైనర్ అని తేలడంతో కేసును జువైనల్ జస్టిస్ బోర్డుకు బదిలీ చేశారు. ఈ కేసు ఫైలును తదుపరి చట్టపరమైన చర్యల కోసం 5వ వీఏసీజేఎం (వాజజీవీ) కోర్టుకు పంపినట్లు చాదర్‌ఘాట్ ఇన్స్‌పెక్టర్ తెలిపారు.

# నారాయణ శ్రవ్య శ్రావణిలను నరేష్ కుమార్ శాలువా కప్పి మెమెంటోను ఇచ్చి సత్కరించడం జరిగింది

### సనాతన సంగీతాన్ని దైవంగా భావించిన శ్రవ్య, శ్రావణీ లు నేటి యువతరం వారిని ఆదర్శంగా తీసుకోవాలి



శంకర్ పల్లి ఆగస్టు 29 వార్త మిర్రర్ భాజపా తెలంగాణ ఎండోమ్మెంట్ ధార్మిక సెల్ రంగారెడ్డి జిల్లా రూరల్ జాయింట్ కన్వీనర్ ఆర్.నరేష్ కుమార్...సనాతన సంగీతాన్ని, ధర్మాన్ని దైవంగా భావించి పాడటమే కాక, ఇతరులకు శిక్షణ ఇస్తూ ప్రోత్సహిస్తున్న శ్రవ్య, శ్రావణీలను నేటి యువతరం వారిని ఆదర్శంగా తీసుకోవాలని, భాజపా తెలంగాణ ఎండోమ్మెంట్ ధార్మిక సెల్ రంగారెడ్డి జిల్లా రూరల్ జాయింట్ కన్వీనర్, మరకత శివలింగ నామ కరణ భక్తుడు, సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు ఆర్.నరేష్ కుమార్ (సతీష్ కుమార్) పిలుపు నిచ్చారు. శక్రవారం సాయంత్రం రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని గుబ్బడి పత్తెపురం లోని శ్రీ రాధ క్రిష్ణ ఆలయ క్షేత్రంలోని సనాతన క్రిష్ణగిరి పాదాల గుట్ట సన్నిదిలో జరిగిన గాణ కచేరిలో శ్రవ్య, శ్రావణీలు ఆలపించిన భక్తి పాటలు భక్తులను భక్తి పారవశ్యంలో తన్మయులయ్యేలా చేశాయి. ఈ సందర్భంగా నరేష్ కుమార్ మాట్లాడుతూ సనాతన భారత సంస్కృతి గొప్పతనం పట్ల వారికున్న అంకిత భావం ఎంతో అభినందనీయం, ఆదర్శనీయమన్నారు. పురతన, సనాతన కళలు అంతరించిపోతున్న ఈ తరుణంలో వాటి పట్ల వీరికున్న శ్రద్ధ భక్తిలను ఒక జాతీయ సంపదగా గుర్తించవలసిన అవసరముందన్నారు. డబ్బు, పేరు కోసం మాత్రమే కొంత మంది పాడుతున్నారని, కాని శ్రవ్య, శ్రావణీలు మాత్రం తెలుగు భాష సంస్కృతి అభివృద్ధి కోసం ఆలయాల వద్ద ఉచితంగా పాడడం కొనియాడ దగ్గ విషయమన్నారు. పిల్లల అభిరుచులను అర్థం చేసకుకొని తండ్రి నారాయణ కూడా వారిని ప్రోత్సహించడం ఆయన మంచితనమన్నారు. నారాయ, శ్రావ్య, శ్రావణీలు మాట్లాడుతూ మేము ఎన్నో కచేరీలు చేశాము కాని నరేష్ లాంటి దైవ భక్తి, దేశ భక్తి కళా వ్యక్తిని ఇక్కడే చూస్తున్నామన్నారు. ఈ క్రిష్ణ గిరి పాదాల గుట్ట ఎంతో ప్రకృతి రమనీయంతో మహిమ గల క్షేత్రంగా ఉందని, తమ సహకారం ఎప్పటికి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమతా స్కూల్ కరెస్పాడెంట్ దావల్ రెడ్డి, శ్రీశ్రీ భ్రమరాంబిక మల్లికార్జున ఆశ్రమ ధర్మకర్త ఎ.నర్సింహాగౌడ్, గ్రామ పెద్దలు ఆర్.రాంలక్ష్మయ్య, భూపతి రెడ్డి, జంగయ్య ముదిరాజ్, ఆర్.జంగయ్య, రాములు గౌడ్, ఆర్.రాజు, శ్రీశైలం గౌడ్, వెంకటేశ్ గౌడ్, హరీష్, సుధాకర్, శ్రీనివాస్, పూజారి ఆదిత్య, చరణ్, మహిళలు, భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు క్రిష్ణగిరి పాదాల గుట్ట చుట్టూ గిరి ప్రదక్షిణ చేయడం జరిగింది. అన్న ప్రసాద దాతలు జంగయ్య దంపతులు పాల్గొన్నారు.

# కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం

### అనాధ వృద్ధుల ముఖాల్లో చిరునవ్వే మా లక్ష్యం- డాక్టర్ కపిల్ కుమార్ అగర్వాల్





వనస్థలిపురం మన వార్త మిర్రర్ ప్రతినిధివనస్థలిపురం అనాధ వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన కృష్ణ గోపాల్ సేవాసమితి అధ్యక్షులు డాక్టర్ కపిల్ కుమార్ అగర్వాల్ వారి సమితి బృందం. నిఖిల్ రెడ్డి సౌజన్యంతో వృద్ధాశ్రమంలో అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించినట్లు డాక్టర్ కపిల్ కుమార్ అగర్వాల్ తెలిపారు అనాధ వృద్ధుల ముఖాల్లో చిరునవ్వే లక్ష్యంగా సేవా కార్యక్రమాల్లో నిర్వహిస్తున్నామని తెలిపారు. అనాధలకు సేవ చేయాలనే సంకల్పం ఉన్నవారు మా సంతిని సంప్రదించాలని కోరారు

# బోనాలపై పోలీసుల నిఘా

### - ఎస్పై కురుమూర్తి



కల్వకుర్తి, ఆగస్టు 29 వార్త మిర్రర్ ప్రతినిధి:- ద

కల్వకుర్తి లో బోనాల పండుగ ఊరేగింపులను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని పోలీసులు నిర్వాహకులకు హెచ్చరికలు జారీ చేశారు. గత ఏడాది బోనాల ఊరేగింపు సందర్భంగా డీజేలు ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బందులు కలిగించడంతో పాటు పోలీసు సిబ్బంది విధులకు ఆటంకం కలిగించిన ఘటనల పై పోలీసులు చర్యలు తీసుకున్నారు.సదరు నిర్వాహకులను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి మరోసారి ఎలాంటి గొడవలకు పాల్పడకుండా హెచ్చరించడంతో పాటు ఎంఆర్ఓ సమక్షంలో ఒక్కొక్కరి పై రూ.1 లక్ష చొప్పున బైండ్ఓవర్ చేసినట్లు పోలీసులు తెలిపారు.ఈ ఏడాది బోనాల ఊరేగింపుల నేపథ్యంలో పోలీసులు స్పష్టమైన నిబంధనలు ప్రకటించారు. ఊరేగింపుల్లో డీజేలు వినియోగిస్తే వాటిని సీజ్ చేయడంతో పాటు నిర్వాహకుల పై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అలాగే ప్రతి ఊరేగింపును రాత్రి 8 గంటలలోపు పూర్తి చేయాలని సూచించారు.ఊరేగింపుల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకున్నా అందుకు నిర్వాహకులదే పూర్తి బాధ్యత ఉంటుందని పోలీసులు స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# ఆలయ అభివృద్ధికి అన్ని వర్గాలు సహకరించాలి..

### అన్ని వర్గాల అభిప్రాయాలను తీసుకుంటాం..
### పెరుగుతున్న జనాభా కు అనుకూలంగా సౌకర్యాలు..
### గోదావరి పుష్కరాలకు మరో 40కోట్ల రూపాయలు..
### రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్..



వార్త మిర్రర్ జగిత్యాల ప్రతినిధి ఆగష్టు 29జగిత్యాల జిల్లా ధర్మపురి క్షేత్రంలోని ఉగ్ర నరసింహస్వామి ఆలయ అభివృద్ధికి అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని, ఆలయ అభివృద్ధిలో భాగంగా అన్ని వర్గాల ప్రజల అభిప్రాయాలు తీసుకొని అమలు చేస్తామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఉన్న ఉగ్ర నరసింహ స్వామి దేవాలయం పునర్ నిర్మాణంపై సమీక్ష సమావేశం శనివారం ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రజాభిప్రాయ సేకరణ, సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, జగిత్యాల జిల్లా గంథ్రాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్, జగిత్యాల అడిషనల్ కలెక్టర్ రాజా గౌడ్, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, ధర్మపురి ఆలయ ఈవో శ్రీనివాస్ తో పాటు ధర్మపురి మున్సిపల్ కౌన్సిలర్లు, ధర్మపురి పేద బ్రాహ్మణులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలోని దేవాలయాల అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. ఇందులో భాగంగా బాసర నుంచి భద్రాచలం వరకు ఉన్న అన్ని ఆలయాల అభివృద్ధికి ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నిధులు కేటాయించాలని అన్నారు. బాసర, కాళేశ్వరం, భద్రాచలంతో పాటు ధర్మపురి క్షేత్రం అభివృద్ధికి ముఖ్యమంత్రి నిధులు కేటాయించినట్లు తెలిపారు. ఆగమ శాస్త్రం ప్రకారం ధర్మపురిలోని ఉగ్ర నరసింహ స్వామి ఆలయాన్ని పునర్నిర్మాణం చేస్తామని తెలిపారు. పునర్ నిర్మాణం కోరకు ప్రభుత్వం రూ.10కోట్లు కేటాయించినట్లు మంత్రి వివరించారు. ధర్మపురి లోని యోగ నరసింహస్వామి ఆలయ అభివృద్ధి కేంద్రం పరిధిలో ఉన్న నేపథ్యంలో మొదట ఉగ్ర నరసింహ స్వామి ఆలయ పునర్నిర్మాణం చేస్తున్నట్లు మంత్రి వివరించారు. ధర్మపురి అగ్రహారం బ్రాహ్మణులు, వేద పండితులతో పాటు పట్టణ ప్రజల అభిప్రాయాలను తీసుకొని ముందుకు సాగుతామని ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని మంత్రి లక్ష్మణ్ కుమార్ పిలుపునిచ్చారు. పెరుగుతున్న జనాభాకు అనుకూలంగా ఆలయాల వద్ద మౌలిక సదుపాయాలు కల్పిస్తామని మంత్రి తెలిపారు. గోదావరి పుష్కరాలకు ధర్మపురి నియోజకవర్గానికి ఇప్పటికీ ప్రభుత్వం రూ. 117 కోట్లు కేటాయించింది మంత్రి తెలిపారు. రూ. 40 కోట్లు బైపాస్ రోడ్లు, పుష్కర ఘాట్ల నిర్మాణానికి ప్రభుత్వం నుండి నిధులు విడుదల కానున్నయని మంత్రి తెలిపారు. దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు మాట్లాడుతూ ధర్మపురి లోని ఉగ్ర నరసింహ స్వామి ఆలయ పునర్ నిర్మాణం రూ.10 కోట్లతో చేపడుతున్నట్లు వివరించారు. ప్రస్తుతం ఉన్న యోగా నరసింహ స్వామి ఆలయ ప్రతిష్టకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉగ్ర నరసింహ స్వామి ఆలయ పునర్నిర్మాణం చేస్తామని హామీ ఇచ్చారు. స్థపతి ప్రసాద్ ఈ సందర్భంగా పునర్నిర్మాణ వివరాలను వివరించారు.





# విశ్వశాంతిలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవ వేడుకలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగస్టు 29

ప్రముఖ కవి, తెలుగు భాషాభిమాని గిడుగు వెంకట రామమూర్తి జయంతిని పురస్కరించుకొని జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని విశ్వశాంతి ఉన్నత పాఠశాల లో తెలుగు భాషా దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గిడుగు వెంకట రామమూర్తి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మచ్చ గంగాధర్ మాట్లాడుతూ, తెలుగు భాష మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని అన్నారు. మాతృభాషపై ప్రతి ఒక్కరూ గౌరవాభిమానాలు పెంపొందించుకోవాలని సూచించారు. విద్యార్థులు తెలుగు భాషను కాపాడుతూ, దాని గొప్పతనాన్ని భావితరాలకు అందించే బాధ్యతను స్వీకరించాలని కోరారు. తెలుగు భాష మాధుర్యాన్ని, గొప్పదనాన్ని చాటిచెప్పేలా విద్యార్థులకు పలు కార్యక్రమాలు నిర్వహించారు. మాతృభాషను ప్రేమించి, నిత్య జీవితంలో తెలుగు వినియోగాన్ని పెంచాలని ఈ సందర్భంగా ఉపాధ్యాయులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ మచ్చ లలిత, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# విద్యతోపాటు యువత క్రీడారంగల్లో రాణించాలి

### ...క్రీడలకు ఆకాశమే హద్దు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 29

విద్యతో పాటు క్రీడా రంగాల్లో విద్యార్థులు, యువత రాణించాలని లయన్స్ క్లబ్ అధ్యక్షులు వాసం ప్రసాద్ అన్నారు. శనివారం జాతీయ క్రీడా దినోత్సవం, తెలుగు భాష దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వ్యాయామ ఉపాధ్యాయులను, తెలుగు పండితులను సాలువ మెమొంటోతో ఘనంగా సన్మానించారు. అనంతరం రాయికల్ బాయ్స్ హై స్కూల్ లో బాస్కెట్ బాల్ స్టేట్ పూర్వ క్రీడాకారులు వాసం ప్రసాద్, దాసరి గంగాధర్, బందెల శ్రీనివాస్, తాటిపాముల శ్యామ్, కుర్మ సుదర్శన్ రెడ్డి, దేవేందర్ల సహకారంతో 15 వేల రూపాయలతో బాస్కెట్ బాల్ కోర్టు లో రింగ్స్, కలర్లు, బాస్కెట్ బాల్ ను అందించి కోర్టును ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత, విద్యార్థులకు చదువుతోపాటు వారిలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాలను వెలికి తీసేందుకు గ్రామీణ క్రీడలు ఎంతో దోహద పడతాయన్నారు. గ్రామీణ క్రీడాకారులను గుర్తించి క్రీడలపై అవగాహన కల్పించి ఉన్నత స్థాయికి ఎదిగేలా ప్రోత్సహించడం లో వ్యాయామ ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు. క్రీడాకారులను తయారు చేసి జిల్లా, రాష్ట్రస్థాయిలో రాణించేలా తీర్చిదిద్ది రాయికల్ మండలానికి పేరు తేవాలన్నారు. క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు ఒత్తిడి నుండి దూరం చేసి ఆరోగ్యంగా ఉంటారని సూచించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కనపర్తి శ్రీనివాస్, కోశాధికారి సుధవేణి మురళి, క్లబ్ సభ్యులు బత్తిని భూమయ్య, మ్యకల రమేష్, మచ్చశేఖర్, దాసరి గంగాధర్, కుర్మ సుదర్శన్ రెడ్డి, ఆడెపు రాంప్రసాద్, బాలే నిఖిల్, సాంబారు శ్రీనివాస్, పులి రమేష్, సామల్ల సత్యనారాయణ, వ్యాయామ, తెలుగు పండిత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# 108 సేవలకు భంగం కలిగించిన వ్యక్తి పై పిర్యాదు



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 29జగిత్యాల జిల్లా రాయికల్ మండలం భూపతిపూర్ గ్రామానికి చెందిన కే రాకేష్ అనునతడు పలుమార్లు108 అత్యవసరసేవకి కాల్ చేస్తు ప్రభుత్వ అత్యవసర సేవ కి భంగం కలిగిస్తున్నాడు. ఇప్పటికి సుమారు ఏడు ఎనిమిది సార్లు ఇలానే చేసేవాడు. చేసిన ప్రతిసారి మందలించడం జరిగింది. అయినా శనివారం రోజు ఉదయం 9 గంటల ప్రాంతం లో మళ్ళీ 108 కి కాల్ చేసి 108 వ్యవస్థకి భంగం కలిగించాడు. 108 జగిత్యాల జిల్లా మేనేజర్ యశోద ఐలయ్య, ఉమ్మడి కరీంనగర్ జిల్లా మేనేజర్ భూమానాగేందర్ వారి ఆదేశాలమేరకు శనివారం రోజు రాయికల్ పిఎస్ లో ఈ ఏంటీ మల్లేశం పైలట్ మల్లారెడ్డి లు పిర్యాదు చెయ్యడం జరిగింది.



# త్రినిటీ పాఠశాలలో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం వేడుకలు..

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఆగస్టు 29

చౌటుప్పల్ మున్సిపాలిటీలోని త్రినిటీ పాఠశాలలో జాతీయ క్రీడ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. త్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ కెవిబి కృష్ణారావు, పాఠశాల ప్రిన్సిపల్, డైరెక్టర్ ఉజ్జిని మంజుల భారత హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాలవేసి సత్కరించారు. ఈ సందర్భంగా కెవిబి కృష్ణారావు ధ్యాన్ చంద్ యొక్క గొప్పతనాన్ని, క్రీడా స్ఫూర్తిని విద్యార్థులకు చక్కగా వివరించారు. అలాగే విద్యార్థులు ఆటల్లో పాల్గొనడం వల్ల శారీరకంగా దృఢంగా ఉంటారని నాయకత్వ లక్షణాలు అభివృద్ధి చెందుతాయని ప్రతి ఒక్కరూ ఏదో ఒక క్రీడల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరచాలని తెలిపారు.ఆగస్టు 22- 2026న హైదరాబాద్ రాజేంద్రనగర్ లోని పయనీర్ స్కూల్లో తెలంగాణ లంగిడి అసోసియేన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి లంగిడి క్రీడ పోటీల్లో త్రినిటీ పాఠశాల విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచారు. అందులో బాలికల విభాగంలో ఎస్.శ్రీనిత, బాలుర విభాగంలో ఎం.నిఖిల్ జాతీయ స్థాయికి ఎంపికయ్యారు.వీరు త్వరలో కేరళలో నిర్వహించే జాతీయస్థాయి క్రీడ పోటిల్లో పాల్గొంటారని తెలిపారు. జాతీయ స్థాయికి ఎంపికైన క్రీడాకారులను పాఠశాల ప్రిన్సిపాల్ డైరెక్టర్ ఉజ్జిని మంజుల చైర్మన్ కెవిబి కృష్ణారావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యాయమ ఉపాధ్యాయులు.టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు...

# అంబేద్కర్ సంఘ భవనాలు పూర్తి చేస్తాం..

**అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు..**
**దట్నూర్ లో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి అడ్లూరి..**



వార్త మిర్రర్ జగిత్యాల ప్రతినిధి ఆగష్టు 29

జగిత్యాల జిల్లాలో మిగిలిపోయిన అంబేద్కర్ సంఘ భవనాలు పూర్తి చేస్తామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం దట్నూర్ గ్రామంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అంబేద్కర్ విగ్రహాన్ని శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి అడ్లూరి మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా సమాజంలోని అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుందని అన్నారు. ప్రపంచం కొనియాడిన మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ద్వారానే పేద ప్రజల సంక్షేమం జరిగిందని, మాజీ ప్రధాని ఇందిరాగాంధీ ఆలోచనతో దేశంలో ఇందిరమ్మ వాడలు లేని గ్రామాలు లేవని మంత్రి అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వం సంక్షేమ శాఖకు బాకీ ఉన్న రూ. 100 కోట్లు విడుదల చేసినట్లు మంత్రి వివరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తీసుకుంటున్న నిర్ణయాలతో సంక్షేమ హాస్టళ్లలో 10వ తరగతి విద్యార్థులకు 99% ఉత్తీర్ణత సాధించారని మంత్రి వివరించారు. ఎస్సీ సంక్షేమ శాఖ ద్వారా యువతకు ఉన్నత విద్య చదువుకోవడానికి విదేశాల్లో ఉద్యోగ అవకాశాల కోసం శిక్షణ ఇస్తామని మంత్రి తెలిపారు. ధర్మపురి నియోజకవర్గంలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని మంత్రి తెలిపారు. బడుగు బలహీన వర్గాలకు ప్రభుత్వం ద్వారా నాణ్యమైన విద్యను అందించడానికి ధర్మపురి నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నామని ధర్మపురిలో డిగ్రీ కళాశాల మంజూరు చేయించామని మంత్రి వివరించారు. అవకాశాలను సద్వినియోగం చేసుకొని యువకులు రాణించాలని మంత్రి లక్ష్మణ్ కుమార్ పిలుపునిచ్చారు. ధర్మపురి నియోజకవర్గంలో ప్రజలకు అందుబాటులో ఉంది నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నట్లు మంత్రి వివరించారు. దట్నూరు గ్రామంలో బ్రిడ్జి పనులు త్వరలోనే ప్రారంభిస్తామని ఈ సందర్భంగా మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బెక్కం గంగారాం, గొల్లపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాపల్లి గంగన్న, గొల్లపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బీమా సంతోష్, జగిత్యాల జిల్లా మాజీ గంథ్రాలయ సంస్థ చైర్మన్ కటారి చంద్రశేఖర్ రావు, అంబేద్కర్ సంఘ జిల్లా అధ్యక్షులు హనుమాడ్లు, గొల్లపల్లి మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, అంబేద్కర్ సంఘం నాయకులు పాల్గొన్నారు.



## మీకు 30 ఏళ్లు దాటాయా..? అయితే, ఈ 3 పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోండి..



ప్రస్తుత కాలంలో చిన్న వయసులోనే గుండెపోటు, మధుమేహం వచ్చే ప్రమాదం పెరుగుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో ఆరోగ్యంపై దృష్టిపెట్టడం మంచిదంటున్నారు ఆరోగ్య నిపుణులు.. అయితే.. మధుమేహం, గుండె జబ్బులు రాకుండా ఉండాలంటే 30 ఏళ్ల వయసులో ఈ పరీక్షలు చేయించుకోవాలని సిఫారసు చేస్తున్నారు..ఈ రోజుల్లో, చిన్న వయసులోనే ఎన్నో అనారోగ్య సమస్యల ప్రమాదం పెరుగుతోంది. 30 ఏళ్ల వయసు వచ్చేసరికి మధుమేహం, గుండె జబ్బుల బాధితులుగా మారుతున్నారు. బిజీ జీవనశైలి, కెరీర్, వ్యక్తిగత జీవితం, పని ఒత్తిడి.. ఇలా అనేక విషయాలు చాలా మంది తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయడానికి కారణమవుతాయి. ఇలాంటి సందర్భాలలో చాలా మంది తమ ఆహారం %-% జీవనశైలిని నిర్లక్ష్యం చేస్తారు.. ఇది చిన్న వయసులోనే మధుమేహం, గుండె జబ్బుల ప్రమాదాన్ని పెంచుతుంది. ఇలాంటి తరుణంలో ఆరోగ్యంపై దృష్టిపెట్టడం చాలా అవసరం.. అంతేకాకుండా.. 30 ఏళ్ల తర్వాత ఈ మూడు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని వైద్య నిపుణులు సిఫార్సు చేస్తున్నారు.. ఇది తీవ్రమైన అనారోగ్యం నుంచి మిమ్మల్ని రక్షించగలదని పేర్కొంటున్నారు.ఎముక సాంద్రత పరీక్ష:30 ఏళ్ల తర్వాత ఎముక సాంద్రత (%దీశీఅవ ణవఅంఱఎ ూవర్‌ఱఅస్త్ర%) పరీక్ష చేయించుకోవాలి. పురుషుడైనా, స్త్రీ అయినా, 40 ఏళ్ల తర్వాత ఎముకలు వేగంగా బలహీనపడటం ప్రారంభిస్తాయి. మీరు 30 ఏళ్ల వయసులో పరీక్ష చేయించుకుంటే, మీకు తక్కువ ఎముక సాంద్రత ఉందో లేదో మీకు తెలుస్తుంది. ఇది మీ ఎముకలు బలహీనపడకుండా నిరోధించడంలో మీకు సహాయపడుతుంది. 30 ఏళ్ల తర్వాత ఎముక సాంద్రత పరీక్ష చేయించుకోవడం చాలా అవసరం..రక్తంలో చక్కెర పరీక్షలు:ప్రపంచవ్యాప్తంగా, ముఖ్యంగా భారతదేశంలో దయాబెటిస్ తీవ్రమైన సమస్యగా మారింది. యువకులు కూడా దయాబెటిస్ బాధితులుగా మారుతున్నారు. ప్రారంభంలో, ప్రజలు దయాబెటిస్‌ను గుర్తించకపోవచ్చు. దయాబెటిస్ అనేది ఎప్పటికీ తగ్గని వ్యాధి.. దీనిని నియంత్రించడం మాత్రమే సాధ్యమవుతుంది. 30 సంవత్సరాల వయస్సు తర్వాత, దయాబెటిస్ వంటి తీవ్రమైన అనారోగ్యాలను నివారించడానికి రక్తంలో చక్కెర పరీక్ష చేయించుకోవడం చాలా అవసరం.. లిపిడ్ ప్రొఫైల్ పరీక్ష:30 సంవత్సరాల వయస్సు తర్వాత లిపిడ్ ప్రొఫైల్ పరీక్ష చేయించుకోవాలి. ఈ పరీక్ష రక్త కొలెస్ట్రాల్ %-% ట్రైగ్లిజరైడ్లను గుర్తించడంలో సహాయపడుతుంది. అధిక ట్రైగ్లిజరైడ్లు గుండె జబ్బుల హెచ్చరిక సంకేతం కావచ్చు. లిపిడ్ ప్రొఫైల్ పరీక్ష గుండె జబ్బులను నివారించడంలో సహాయపడుతుంది.మీకు 30 ఏళ్లు దాటాయా..? అయితే, ఈ 3 పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోండి..ప్రస్తుత కాలంలో చిన్న వయసులోనే గుండెపోటు, మధుమేహం వచ్చే ప్రమాదం పెరుగుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో ఆరోగ్యంపై దృష్టిపెట్టడం మంచిదంటున్నారు ఆరోగ్య నిపుణులు.. అయితే.. మధుమేహం, గుండె జబ్బులు రాకుండా ఉండాలంటే 30 ఏళ్ల వయసులో ఈ పరీక్షలు చేయించుకోవాలని సిఫారసు చేస్తున్నారు..మీకు 30 ఏళ్లు దాటాయా..? అయితే, ఈ 3 పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోండి..ఈ రోజుల్లో, చిన్న వయసులోనే ఎన్నో అనారోగ్య సమస్యల ప్రమాదం పెరుగుతోంది. 30 ఏళ్ల వయసు వచ్చేసరికి మధుమేహం, గుండె జబ్బుల బాధితులుగా మారుతున్నారు. బిజీ జీవనశైలి, కెరీర్, వ్యక్తిగత జీవితం, పని ఒత్తిడి.. ఇలా అనేక విషయాలు చాలా మంది తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయడానికి కారణమవుతాయి. ఇలాంటి సందర్భాలలో చాలా మంది తమ ఆహారం %-% జీవనశైలిని నిర్లక్ష్యం చేస్తారు.. ఇది చిన్న వయసులోనే మధుమేహం, గుండె జబ్బుల ప్రమాదాన్ని పెంచుతుంది. ఇలాంటి తరుణంలో ఆరోగ్యంపై దృష్టిపెట్టడం చాలా అవసరం.. అంతేకాకుండా.. 30 ఏళ్ల తర్వాత ఈ మూడు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని వైద్య నిపుణులు సిఫార్సు చేస్తున్నారు.. ఇది తీవ్రమైన అనారోగ్యం నుంచి మిమ్మల్ని రక్షించగలదని పేర్కొంటున్నారు.ఎముక సాంద్రత పరీక్ష:30 ఏళ్ల తర్వాత ఎముక సాంద్రత (%దీశీఅవ ణవఅంఱఎ ూవర్‌ఱఅస్త్ర%) పరీక్ష చేయించుకోవాలి. పురుషుడైనా, స్త్రీ అయినా, 40 ఏళ్ల తర్వాత ఎముకలు వేగంగా బలహీనపడటం ప్రారంభిస్తాయి.

## ఓరీ దేవుడో తల్లిపాలలో యురేనియం గుర్తింపు..! శిశువుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం..

బిహార్‌లోని బాలింతల తల్లిపాలలో యురేనియం (%ఖ%-238) ఉన్నట్లు శాస్త్రవేత్తలు గుర్తించారు. స్థాయిలు తక్కువగా ఉన్నప్పటికీ, శిశువులకు దీర్ఘకాలంలో ఆరోగ్య సమస్యలు రావచ్చని వైద్యులు హెచ్చరించారు. అయితే, జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, నమూనాలు అనుమతించదగిన పరిమితి కంటే తక్కువగానే ఉన్నాయని స్పష్టం చేసింది.ఓరీ దేవుడో తల్లిపాలలో యురేనియం గుర్తింపు..! శిశువుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం..నవజాత శిశువుకు తల్లి పాలు ఉత్తమ ఆహారం. కానీ, ఇప్పుడు అవే విషంగా మారే ప్రమాదం ముంచుకొస్తోంది. తాజా పరిశోధనలో తల్లి పాలలో యురేనియం (%ఖ%-238) ఉన్నట్లు శాస్త్రవేత్తలు గుర్తించారు. ఈ షాకింగ్ ఘటన బీహార్‌లో వెలుగు చూసింది. బీహార్‌లోని 6 జిల్లాల్లో జరిగిన పరిశోధనలో 40 మంది బాలింతల తల్లిపాలలో యురేనియం (%ఖ%-238) ఉన్నట్లు శాస్త్రవేత్తలు గుర్తించారు. ఈ యురేనియం స్థాయిలు తక్కువగా ఉన్నప్పటికీ, శిశువులు దీర్ఘకాలంలో క్యాన్సరేతర సమస్యలను ఎదుర్కొనే అవకాశం ఉందని వైద్యులు అంటున్నారు.చాలా కాలంగా భూగర్భ జలాల్లో ఉన్న ఈ విషపూరిత మూలకం నవజాత శిశువుల శరీరాలకు నేరుగా చేరుకుంటుందని చెబుతున్నారు. అయితే, జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ అధికారి ఈ విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. అధ్యయనంలో పేర్కొన్న యురేనియం నమూనాలు ప్రపంచ ఆరోగ్య సంస్థ అనుమతించదగిన పరిమితి కంటే తక్కువగానే ఉన్నాయన్నారు.ఈ పరిశోధనను పాట్నాకు చెందిన మహావీర్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ నుండి డాక్టర్ అరుణ్ కుమార్, ప్రొఫెసర్ అశోక్ ఘోష్ నేతృత్వంలోని బృందం నిర్వహించింది. న్యూఢిల్లీలోని ఎయిమ్స్ బయోకెమిస్ట్రీ విభాగానికి చెందిన డాక్టర్ అశోక్ శర్మ, అతని బృందం కూడా ఇందులో పాల్గొన్నారు.ఇవి కూడా చదవండి 6 జిల్లాల నుండి 40 మంది తల్లుల పాల నమూనాలను పరీక్షించారు. అక్టోబర్ 2021, జూలై 2024 మధ్య నిర్వహించిన

ఈ అధ్యయనంలో, భోజ్‌పూర్, సమస్తిపూర్, బెగుసరాయ్,




ఖగారియా, కతిహార్, నలంద నుండి 17%-%35 సంవత్సరాల వయస్సు గల 40 మంది తల్లుల నుండి పాల నమూనాలను సేకరించారు. అన్ని నమూనాలలో యురేనియం (238) ఉన్నట్టుగా గుర్తించారు.. దాని స్థాయిలు 0 నుండి 5.25 వరకు ఉన్నాయి. తల్లి పాలలో యురేనియంకు ఎటువంటి సురక్షిత పరిమితి లేదు. నివేదిక ప్రకారం, దాదాపు 70 శాతం మంది శిశువులు క్యాన్సర్ కారక ఆరోగ్య ప్రమాదాలనుకలిగించేస్థాయిలలో యురేనియంకు గురయ్యారు.

## ప్రతిరోజూ 15 నిమిషాలు కేటాయిస్తే ఒత్తిడిని సులభంగా ఎదుర్కోవచ్చని తెలుసా?



ఈ రోజుల్లో ఒత్తిడి లేని సగటు మనిషి లేడంటే అతిశయోక్తి కాదు. సాంకేతికత, మారిన జీవనశైలి.. ఇలా ఒత్తిడికి ఎన్నో కారణాలు ఉన్నాయి. ఉద్యోగం, కుటుంబం, ఆరోగ్య సమస్యలు, సోషల్ మీడియా.. అన్నీ కలిసి ఒత్తిడిని పెంచేస్తూ శారీరక, మానసిక ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నాయి. తలనొప్పి, ఆందోళన ..ఈ రోజుల్లో ఒత్తిడి లేని సగటు మనిషి లేడంటే అతిశయోక్తి కాదు. సాంకేతికత, మారిన జీవనశైలి.. ఇలా ఒత్తిడికి ఎన్నో కారణాలు ఉన్నాయి. ఉద్యోగం, కుటుంబం, ఆరోగ్య సమస్యలు, సోషల్ మీడియా.. అన్నీ కలిసి ఒత్తిడిని పెంచేస్తూ శారీరక, మానసిక ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నాయి. తలనొప్పి, ఆందోళన, నిద్ర లేకపోవడం%శొ% ఇవన్నీ సాధారణమే అవుతున్నాయి.కానీ వీటిని ఎదుర్కొనే మ్యాజిక్ మార్గం ఏంటంటే? యోగా! ముఖ్యంగా ప్రాణాయామం (శ్వాస వ్యాయామాలు). రోజుకి ఒక్క గంట కాలేదా, ఒత్తిడిగా ఉన్నప్పుడు 10-15 నిమిషాలు చేసినా మంచి ఫలితం ఉంటుంది. మనసు కూల్‌గా, శరీరం ఫ్రెష్‌గా ఉంటాయి. ఏ ఆసనాలు ఒత్తిడిని తగ్గిస్తాయో తెలుసుకుందాం.. పద్మాసనంయోగా మొదలు పెట్టేందుకు మొదటి ఆసనం ఇది. మామూలుగా కూర్చునే స్థితి. మార్నింగ్ టైంలో ఫ్రెష్ ఎయిర్ ఉన్న ప్లేస్‌లో కూర్చోండి. కాళ్లు క్రాస్‌లెగ్డ్‌గా పెట్టుకోండి. నిటారుగా కూర్చుని చేతులు మోకాళ్ల మీద పెట్టుకోవాలి. కళ్లు మూసుకుని ప్రాణాయామం చేయాలి. ఇది మనసుకి ప్రశాంతత ఇస్తుంది. శ్వాస తప్ప మరేమీ ఆలోచించకుండా చేస్తుంది. స్ట్రెస్ వచ్చినప్పుడు ఈ పోజ్‌లో కూర్చొని డీప్ బ్రీత్ తీసుకుంటే మనసు తేలికపడుతుంది.

## మార్నింగ్ లేవగానే చేతులు, కాళ్లల్లో తిమ్మిర్లు వస్తున్నాయా? కారణాలు ఇవే!



%ఎముశ్రీప్ర ఝతీవ%: మద్యం సేవించడం వల్లఅతిగా మద్యం సేవించడం వల్ల కూడా నరాలు, కణజాలం దెబ్బతింటుంది. ఇందులోని విటమిన్ బి12, ఫోలేట్ వంటి ముఖ్యమైన పోషకాలు తగ్గిపోతాయి. ఇది నరాల మీద చాలా చెడు ప్రభావం చూపుతుంది. దీని వల్ల పాదాలు..శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవడానికి రకరకాల ప్రయత్నాలు చేయాల్సి ఉంటుంది. ఆరోగ్యంగా తినడం, సమయానికి వ్యాయామం చేయడం వంటివి. కానీ కొన్నిసార్లు అలాంటి కొన్ని లక్షణాలు శరీరంలో కనిపించడం ప్రారంభిస్తాయి. అసలు కారణం అర్థం చేసుకోవడం కష్టంగా అనిపిస్తుంది. ఈ సమస్యలలో ఒకటి చేతులు, కాళ్ళలో జలదరింపు. తరచుగా ఈ సమస్య నిరంతరం కూర్చోవడం లేదా నిలబడి ఉండటం, శరీరంలోని ఏదైనా భాగంపై ఎక్కువసేపు బరువు పెట్టడం వల్ల సంభవిస్తుంది. కానీ మీరు దీన్ని చేయకపోతే, ఇప్పటికీ ఈ సమస్య సంభవిస్తుంది. అప్పుడు మీరు దానికి కారణాన్ని తెలుసుకోవాలి.చేతులు, కాళ్ళలో జలదరింపుకు కారణమేమిటి?చేతులు, కాళ్ళలో జలదరింపునకు అనేక కారణాలు ఉండవచ్చు. విటమిన్ లోపం వల్ల కూడా ఈ సమస్య రావచ్చు. నరాలు ఆరోగ్యంగా ఉండాలంటే కొన్ని విటమిన్లు అవసరం. విటమిన్ %దీ%12, విటమిన్ %దీ%6, విటమిన్ %దీ%1, విటమిన్ %జు%, విటమిన్ %దీ%9 లేదా ఫోలేట్ వంటివి. విటమిన్ %దీ%12 కణాలకు శక్తిని ఉత్పత్తి చేయడానికి అవసరమైన మూలంగా పరిగణించబడుతుంది. శరీరంలో ఏదైనా విటమిన్ లోపం ఉంటే ఈ సమస్య రావచ్చు.ఇది కూడా చదవండి: %ఝర్బ ూఱజూం%: మీ ఇంటి ప్రవేశ ద్వారం వద్ద ఈ పనులు అస్సలు చేయకూడదు.. వాస్తు నిపుణుల హెచ్చరికమధుమేహం:మధుమేహం వల్ల కాళ్లు, కాళ్లలో, కొన్నిసార్లు చేతులు, చేతుల్లో జలదరింపు ఉంటుంది. రక్తంలో చక్కెర అధిక మొత్తంలో నరాల నష్టం కలిగిస్తుంది. ఈ సమస్య వల్ల శరీరంలోని నరాలకు సరఫరా చేసే రక్తనాళాలు కూడా దెబ్బతింటాయి. నరాలకు తగినంత ఆక్సిజన్ లభించనప్పుడు. అవి సరిగ్గా పనిచేయవు. చుట్టుపక్కల కణజాలాల నుండి సిరలపై ఎక్కువ ఒత్తిడి ఉన్నప్పుడు, సిరలు ఎండిపోవడం జరగవచ్చు. శరీరంలోని అనేక భాగాలలోని నరాలు కుదించబడి చేతులు లేదా పాదాలను ప్రభావితం చేస్తాయి. దీనివల్ల జలదరింపు, తిమ్మిరి లేదా నొప్పి వస్తుంది.కిడ్నీ ఫెయిల్యూర్ కిడ్నీలు శరీరానికి అనుగుణంగా సరిగా పనిచేయనప్పుడు కిడ్నీ ఫెయిల్యూర్ వస్తుంది. అధిక రక్తపోటు, మధుమేహం వంటి సమస్యలు మూత్రపిండాల వైఫల్యానికి కారణమవుతాయి. మూత్రపిండాలు సరిగా పనిచేయనప్పుడు, ద్రవం, వ్యర్థ పదార్థాలు శరీరంలో పేరుకుపోతాయి. దీని వలన నరాల దెబ్బతింటుంది. అటువంటి పరిస్థితిలో చేతులు, కాళ్ళలో జలదరింపు సమస్య వస్తుంది.

### పోషకాల గని బెల్లం.. ఇలా తిన్నారంటే తక్షణ శక్తి, రెట్టింపు లాభాలు..



బెల్లం కాల్షియం, మెగ్నీషియం, విటమిన్లతో నిండిన సహజ స్వీటెనర్. ఇది శరీరానికి శక్తినిచ్చి, జీర్ణశక్తిని మెరుగుపరుస్తుంది. రక్తహీనత, ఋతు సమస్యలు, మలబద్ధకం వంటి వాటికి సహాయపడుతుంది. నువ్వులు, పసుపు, నెయ్యి వంటి వాటితో కలిపి తీసుకుంటే రోగనిరోధక శక్తి, జుట్టు ఆరోగ్యం, ఎముకల బలం పెరుగుతాయి. అనేక ఆరోగ్య ప్రయోజనాలతో కూడిన బెల్లం మన పూర్వీకుల గొప్ప కానుక.బెల్లం ఆరోగ్యానికి చాలా మంచిది. తియ్యటి బెల్లంలో కాల్షియం, మెగ్నీషియం, పొటాషియం వంటి ఖనిజాలతో సమృద్ధిగా లభిస్తాయి. వీటితో పాటు, ఇందులో విటమిన్లు బి-కాంప్లెక్స్, సి, డి2, ఇ పుష్కలంగా ఉంటాయి. కాల్షియం, మెగ్నీషియం, పొటాషియం, బి-కాంప్లెక్స్, విటమిన్లు సి, డి2, ఇ లతో సమృద్ధిగా ఉంటుంది. దీన్ని తరచుగా తినడం వల్ల శరీరానికి చాలా మేలు జరుగుతుంది. ఇవి శరీరానికి త్వరగా శక్తిని అందించడంలో సహాయపడతాయి. జీర్ణ సమస్యలు, మలబద్ధకం, ఋతు నొప్పులు, రక్తహీనతకు పూర్వీకులు దీనిని ఉపయోగించారు. బెల్లం రక్తహీనత సమస్యను తగ్గించడంలో సహాయపడుతుంది. రక్తపోటును నియంత్రించడంలో కూడా సహాయపడుతుంది. రెట్టింపు ప్రయోజనాల కోసం బెల్లంను కొన్ని పదార్థాలతో కలిపి తీసుకోవచ్చని నిపుణులు అంటున్నారు.నువ్వులు, బెల్లం కలిపి తీసుకోవడం వల్ల దగ్గు, జలుబు, జ్వరం సమస్యలు తగ్గుతాయి. పప్పు ధాన్యాలతో కలిపి తినడం వల్ల శరీర శక్తి పెరుగుతుంది. ఆకలిని అదుపులో ఉంచుతుంది. పసుపుతో కలిపి తింటే రోగనిరోధక శక్తి పెరుగుతుంది. మెంతుల పొడితో కలిపి తీసుకుంటే, శరీరంలో జ్వరం, మంట తగ్గుతుంది. మెంతులతో కలిపి తింటే..